కోట మైసమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

కోట మైసమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 20: మండలంలోని పర్వతాపురంలో కోట మైసమ్మ దేవత విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరై మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయనకు ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు నూతన ఆలయాన్ని సందర్శించి పూజలు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ నిర్మలతోపాటు గ్రామ పెద్దలు మాజీ మంత్రిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణనాయక్, నాగిరెడ్డి, సుధాకర్, మాజీ సర్పంచులు బాలస్వామి, ఆంజనేయులు గౌడ్, నాయకులు మల్లేశ్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

ఆర్ఎస్పీ గెలుపునకు కృషి చేయాలి

● అలంపూర్ ఎంపీ ఎన్నికల బీఆర్ఎస్ ఇంచార్జి దేవరి మల్లప్ప

మాట్లాడుతున్న ఎంపీ ఎన్నికల అలంపూర్ ఇంచార్జి దేవరి మల్లప్ప

అయిజ, ఏప్రిల్ 20: నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపునకు ప్రతిఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని ఎంపీ ఎన్నికల బీఆర్ఎస్ అలంపూర్ ఇంచార్జి, ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప కోరారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా, అలంపూర్ ప్రాంతబిడ్డగా ఆర్ఎస్ ప్రవీణ్ పోటీ చేస్తున్నారని, మాజీ ఐపీఎస్ అధికారిగా, గురుకులాల కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రానికి సుపరిచితులుగా ఉన్నారని, అలాంటి వ్యక్తిని భారీ మెజార్టీతో గెలుపించుకోవాల్సిన అవసరం అలంపూర్ ప్రజానికి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అసెంబ్లీ గెలుపొందిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ చిన్న హన్మంతు, బీఆర్ఎస్ నాయకులు బింగిదొడ్డి ఎంపీటీసీ చిన్న రాముడు, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మాజీ సర్పంచ్ వెంకటేశ్ తదితులు పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీల అమలులో విఫలం'

కేతేపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్

పాన్‌గల్, ఏప్రిల్ 20: వందరోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కులేదని బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి సుధాకర్‌రావు, ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కేతేపల్లిలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలు, గ్యారంటీలను అమలు చేసేలా ఒత్తిడి తెస్తూ ప్రజల తరపున పోరాటం చేయాలన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

అమరచింత, ఏప్రిల్ 20: ఎంపీ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించేందుకు ఉమ్మడి జిల్లా ప్రజాపంథ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథ (మాస్‌లైన్)రాష్ట్ర నాయకుడు కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐఎంఎల్ ప్రజాపంథ కార్యాలయంలో ఉమ్మడి ముఖ్య కార్యకర్తల సదస్సుకు జిల్లాల కార్యదర్శి సీహెచ్ రాంచందర్ అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ మాట్లాడుతూ.. దేశంలో పదేండ్లపాటు అధికారం వెలగబెట్టిన మతోన్మాద బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

WANTED
★హైదరాబాద్‌లో ఆర్థికంగా స్థిరపడడానికి అద్భుత అవకాశం కష్టపడి పనిచేసే వారికి మంచి సంపాదన, ఫ్రీ వసతి + భోజనం కలదు. ఫోన్: 8121748850
NT-340525

LAND FOR SALE
★మహబూబ్‌నగర్ నాగర్ కర్నూర్ వనపర్తి కొల్లాపూర్ ఏరియాలో భూములు కొనబడును అమ్మబడును. ఫోన్: 8977221649.
NT-311897

WANTED TEACHERS
★RBVRR Reddy Model High School (English Medium), NH-44, Williamkonda, Kothakota (Mdl), Wanaparthy Dist., requires Qualified and Experienced Teachers for all subjects for classes 5th to 10th. Boarding & Lodging provided. Mail your Resume to : rbvrrmhs1995@gmail.com contact No. 7032039346
NT-311989

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈవీఎంలు, వీవీప్యాట్‌ల అందజేత

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 20: మొదటి ర్యాండమైజేషన్ తర్వాత ఈవీఎం, వీవీప్యాట్‌లు గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేసినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి సంతోష్ పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి గోడౌన్ తాళం తీసి ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఈవీఎంలను రిటర్నింగ్ అధికారులకు అందజేసి స్ట్రాంగ్ గదులకు తరలించినట్లు తెలిపారు. గోడౌన్‌లో ఉన్న ఈవీఎంలకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినందున పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణకు ఉపయోగించాల్సిన ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు బ్యాట్ యూనిట్లు, వీవీప్యాట్‌లను జిల్లా ఎన్నికల అధికారి ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేసి స్ట్రాంగ్ గదులకు తరలించి భద్రపర్చాలని ఆదేశించారు. గద్వాల నియోజకవర్గానికి సంబంధించి బ్యాలెట్ యూనిట్లు 378, కంట్రోల్ యూనిట్లు 378, వీవీ ప్యాట్‌లు424 కేటాయించగా, అలంపూర్ నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 363, కంట్రోల్ యూనిట్లు 363, వీవీప్యాట్‌లు 407 కేటాయించామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లు, ఆర్డీవో రాంచందర్, అధికారులు నరేశ్, తాసీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఈవీఎంల అప్పగింత

వనపర్తి, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు మొదటి ర్యాండమైజేషన్ అనంతరం ఈవీఎంలను వనపర్తి సహాయ రిటర్నింగ్ అధికారి నగేశ్‌కు అప్పగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదాం నుంచి ప్రజాప్రతినిధులు, కలెక్టర్, అదనపు కలెక్టర్ల సమక్షంలో క్లోజ్డ్ కంటైనర్‌లో పోలీసు భద్రతతో చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్‌ను పోలీసు బందోబస్తు నడుమ చిట్యాల లోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ యాదగిరి, రమేశ్‌రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు దాసరాజు ప్రవీణ్, కుమారస్వామి, పరమేశ్వరాచారి, వేణాచారి, భరత్, శేఖర్, రహీం ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గద్వాలలో ఈవీఎంలను సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పజెప్పుతున్న కలెక్టర్ తేజస్‌నందలాల్

ఆంగ్లంపై పట్టు ఉండాలి

గద్వాలటౌన్, ఏప్రిల్ 20: ప్రతి విద్యార్థికి ఆంగ్లంపై పట్టు ఉండాలని ప్రిన్సిపాల్ కలందర్‌బాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ కళాశాలలో శనివారం ఇంగ్లిష్ ఎంపవరంగ్ స్కిల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంగ్లిష్‌ను సులభంగా నేర్చుకునేందుకు అనేక మార్గాలు ఉత్తన్నాయన్నారు. అలాగే బోధన చేయడానికి అనేకమంది విద్వాంసులు ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణమూర్తి, రాములు తదితరలు ఉన్నారు.

ఘనంగా గ్రాడ్యూవేషన్‌డే

మల్దకల్, ఏప్రిల్ 20: మండలంలోని తాటికుంట అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గ్రాడ్యూవేషన్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అంగన్‌వాడీ సూపర్ వైజర్ నాగరాణి, హెచ్ఎం లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు, జానపద నృత్యాలు, తల్లిదండ్రులపై క్రమశిక్షణ, సంప్రదాయాలను తెలిపే సాం స్కృతిక ప్రదర్శనలు, ప్రీస్కూల్ ద్వారా నేర్చుకున్న ఆటలు, పాటలు, పాఠాలు ప్రదర్శించారు. వేషాధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మంజుల, అలాయాఖాత్, లక్ష్మీనారాయణమ్మ, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'ఫైర్' వారోత్సవాలు

అలంపూర్, ఏప్రిల్ 20 : గత వారం రోజులుగా అలంపూరు ఫైర్ స్టేసన్ ఇన్‌చార్జ్ కురుమూర్తి ఆధ్వర్యంలో కొనసాగిన ఫైర్‌సర్వీస్ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఒక్కోరోజు ఒక్కో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చివరిరోజు స్థానిక ప్రయాగ్ పాఠశాలలో ఫైర్ ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్‌స్టేషన్ సిబ్బంది, తదితరులు ల్గొన్నారు.

22 వరకు పాలిటెక్నిక్ దరఖాస్తుకు గడువు

వనపర్తి టౌన్/ గద్వాల, ఏప్రిల్ 20: ప్రభుత్వ కృష్ణదేవర పాలిటెక్నిక్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఈనెల 22 చివరి తేదీ అని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. మే24న ప్రవేశపరీక్ష ఉం టుందని చెప్పారు. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్ అండ్ ఇ న్‌స్ట్రుమేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ కో ర్సులు ఉన్నాయని, 10వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని సూచించారు. ఇంటర్మీడియట్ అర్హతతో బీ ఫార్మసి లో సీట్లు ఉన్నాయని, ఒక్కో కో ర్సుకు 60సీట్ల చొప్పున ఉంటాయని తెలిపా రు. ఏప్రిల్ 22లోగా దరఖాస్తులు చే సుకోవాలని, అపరాధ రుసుముతో 24వ తేదీ వరకు, రూ.300 అపరాధ రుసుముతో ఏప్రిల్ 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.

తడిసిన ధాన్యం పరిశీలన

వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలు

వనపర్తి, ఏప్రిల్ 20: వనపర్తి మార్కెట్ యార్డులో శనివారం కురిసిన చిన్నపాటి వర్షానికి ధాన్యం తడిసింది. ఈ సందర్భంగా వనపర్తి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఏమాత్రం వర్షం వచ్చినా నీళ్లు వెళ్లడానికి సరైన కాల్వలు లేక సీసీ బెడ్‌లు లేక రైతులు తీసుకొచ్చే ధాన్యం తడిసిపోతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు వ్యవసాయ మార్కెట్‌పై దృష్టి పెట్టి రైతులకు నష్టం కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో రైతులు చిన్నరాయుడు, తిరుపతయ్య, రమేశ్, లక్ష్మి, ఎర్రన్న, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నూతన పీఏసీసీఎస్ ఏర్పాటు చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

● అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల, ఏప్రిల్ 20: జిల్లాలో నూతనంగా మల్టీపర్పస్ పీఏసీసీఎస్, ఫిషరీస్, డైరీ, సహకార సంఘాల సొసైటీలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కో ఆపరేటివ్ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు కేంద్రం ప్రకటించిన సహకార్ సే సమృద్ధి పథకం కింద జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల్లో మల్టీపర్పస్ సొసైటీలను వచ్చే ఐదేండ్లలో ఏర్పాటు చేయాలని, సొసైటీలో ఉండే సభ్యుల ఆర్థిక అభివృద్ధి కోసం పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పన కింద పెట్రోల్ బంకులు, ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్, మీ-సేవా కేంద్రాలు, ఎరువులు, చౌకధర దుకాణాల ఏర్పాటుకు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల ద్వారా ఆర్థిక రుణ సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా సంఘం సభ్యులకు బహుళ ప్రయోజనాలు చేకూర్చడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధిత అధికారులు అందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో అధికారులు ప్రసాద్‌రావు, కాంతమ్మ, గోవింద్‌నాయక్, షకీలాభాను, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌ల విస్తృత తనిఖీలు

● వనపర్తి జిల్లా వ్యాప్తంగా రూ.15.40 లక్షలు నగదు స్వాధీనం

వనపర్తిలో సీఐ ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో వాహనాల తనిఖీలు నిర్వహించగా జిల్లావ్యాప్తంగా రూర.15,40,500 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ రక్షితా మూర్తి తెలిపారు. వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుతి షోరూం ఎదురుగా సీఐ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో రూ.4,27,500, వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.లక్షా50వేలు, గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో రూ.3.90లక్షలు, పెబ్బేర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రూ.లక్ష, పెద్దమందడి జాతీయ రహదారిపై రూ.59వేలు, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.లక్షా11వేలు, మదనాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.60వేలు, శ్రీరంగాపురం పరిధిలో రూ.లక్షా49వేలు, అమరచింత పోలీస్‌స్టేషన్ పరిధిలో రూ.లక్ష అనుమతి పత్రాలు చూపించకపోవడంతో సీజ్ చేశామని చెప్పారు. ఎన్నికల నియమావళిని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, నగదు, మద్యం సరఫరాపై నిఘా ఉంటుందని ఆమె చెప్పారు. రూ.50వేలకు మించి నగదు తమవెంట తీసుకెళ్లొద్దని ఎస్పీ సూచించారు.

ఉండవెల్లిలో రూ .62వేలు పట్టివేత

ఉండవెల్లి, ఏప్రిల్ 20: మండలంలోని పుల్లూరు టోల్‌ప్లాజా చెక్‌పోస్టు వద్ద పార్లమెంటు ఎన్నికల నేపథ్యం వాహనాల తనిఖీలో భాగంగా శనివారం రూ. 62, 900 నగదును పోలీసులు పట్టుకున్నారు. అలాగే తనిఖీల్లో మరో మహిళ వద్ద 60 సీసీల మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఎంబిబి ఇలియాజ్ రూ. 62, 900 తన వెంట తీసుకొని హైదరాబాద్‌కు బస్సులో తీసుకొని వెళుతున్నాడు, తనికీల్లో నగదుకు ఎలాంటి ధృవపత్రాలు లేనందున సీజ్ చేశామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. అలాగే కర్నూలుకు చెందిన పార్వతిబాయి 60 మద్యం సీసాలను తీసుకొని అలంపూర్ చౌరస్తా నుండి కర్నూలుకు ఆటోలో వెళుతుండగా తనిఖీ చేసి మద్యంను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

కేటీదొడ్డి, ఏప్రిల్ 20: ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సరిహద్దు చెక్‌పోస్టులో ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. మండలంలోని కర్ణాటక బార్డర్ నందిన్నె చెక్‌పోస్ట్ వద్ద శనివారం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు, అధికారులు వాహనాలను తనిఖీ చేశారు.

రాజోళిలో..

రాజోళి, ఏప్రిల్ 81 : మండలంలోని ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో నగదు పట్టుబడినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. శనివారం ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది అధ్వర్యంలో నిర్వహిస్తున్న తనిఖీలో మండల కేంద్రానికి చెందిన వ్యక్తి నుండి రూ. 2లక్షల నగదును గుర్తించినట్లు పేర్కొన్నారు. సీజ్ చేసిన నగదును ఫోరెన్సీ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

అమరవాయిలో వరుస చోరీలు

మల్దకల్, ఏప్రిల్ 20: అమరవాయిలో శుక్రవారం రాత్రిదొంగల కలకలం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బస్టాండ్ ప్రాంతంలోని ఇంటివద్ద ఆరుబయట నిద్రిస్తున్న రహీంబేగ్ జేబులో నుంచి రూ.200 అపహరించారు. అలాగే రాత్రి 12:30గంటల సమయంలో తెలుగు కృష్ణ హోటల్‌వద్ద కృష్ణ భార్యమెడలో పుస్తెల తాడు, చెవుకమ్మలను చోరీచేసే సమయంలో ఆమెమేల్కొని కేకలు వేయడంతో భర్తతోపాటు చుట్టుపక్కల ఇండ్లవారు అక్కడి చేరుకోగా.. దొంగలు పారిపోయారు. గ్రామస్తులు వారిని వెంబడించినా ఫలితం లేకపోయింది. కావున పోలీసులు బ స్టాండ్ ప్రాంతంతోపాటు గ్రామంలో ముఖ్య కూడళ్లపద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో గత నెలలో బస్టాండ్ వద్ద చింతలమునిస్వామి ఆలయంలో దొంగలు స్వామివారి వెండి వస్తువులు దొంగిలించారు. ఇలా వరుస చోరీలకు పాల్పడుతున్నవారిపై పోలీసులు గస్తీ ముమ్మరం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయంపై ఎస్సై సురేశ్‌గౌడ్‌ను వివరణకోరగా.. బాధితుల నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

వైభవంగా లక్ష దీపోత్సవం

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 20 : మండలంలోని సోలీపూర్ గ్రామంలో లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన దీపోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి, శారదరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం పొందారు.

గ్యాస్ లీకై.. అగ్నిప్రమాదం

అగ్నిప్రమాదంలో దగ్ధమైన గుడిసె.. కాలిపోయిన డబ్బులు

● గుడిసె దగ్ధం, ఒకరికి గాయాలు
● రూ.3లక్షల వరకు ఆస్తినష్టం

గట్టు, ఏప్రిల్ 20: గ్యాస్ లీకై అగ్నిప్రమాదం సంభవించి గుడిసె దగ్ధమైన ఘటన మండలంలోని బోయలగూడెంలో శనివారం చోటుచేసుకున్నది. రెవెన్యూ అధికారుల కథనం ప్రకారం.. ఉప్పరి హనుమంతమ్మ మ ధ్యాహ్నం గ్యాస్‌పొయ్యి మీద వంట చేస్తుండ గా పైప్ నుంచి గ్యాస్ లీకైంది. ఈ సమయం లో మంటలు వ్యాపించి గుడిసె మొత్తానికి వ్యాపించాయి. అప్రమత్తమైన కుటుంబసభ్యులు గుడిసె బయటకు వచ్చి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. కాగా మంటలను అదుపుచేసే క్రమంలో హనుమంతమ్మ కుమారుడు రాముడుకి స్వల్ప గాయాలయ్యాయి. ఇదిలాఉండగా అగ్నిప్రమాదంలో రూ.లక్ష నగదు కాలిపోయింది. అరతులం బంగారు, నాలుగు ప్యాకెట్ల బియ్యం, వంట సామగ్రి, ఫ్యాన్, కూలర్ తదితర సామగ్రి కాలిపోయాయి. ఇరవై నాలుగు తులాల వెండి కాలిపోయినా కరగకుండా ఉండిపోయింది. ఆస్తినష్టం రూ.3లక్షల వరకు ఉంటుందని అంచనా. కాగా తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఉప్పరి హనుమంతమ్మ ప్రభుత్వాన్ని కోరుతోంది.

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేకచర్యలు

● డీపీవో వెంకట్‌రెడ్డి

అయిజ, ఏప్రిల్ 20 : మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాజాపురం గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి డీపీవో క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి మిషన్ భగరీథ నీరు గ్రామానికి సరిపడే నీరు అందకపోవడంతో నీటి ఎద్దడి నెలకొనడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు నీటి సరఫరాకు కావల్సిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించినట్లు డీపీవో తెలిపారు. గ్రామానికి సమీపంలోని ఓ రైతు బోరు నుంచి గ్రామానికి నీటి సరఫరా చేసేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే ఊరబావి, సమీపంలో ఉండే బోర్లను పరిశీలించినట్లు వెల్లడించారు. గ్రామంలోని ఓహెచ్‌ఆర్ ట్యాంకులు, మినీ ట్యాంకులకు నీటి సరఫరా చేసి ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, ఎంపీవో నర్సింహారెడ్డి, కార్యదర్శి, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు పోలీసులు

● గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, ఏప్రిల్ 20: ప్రజల చెంతకు పోలీసుల అధికారులు, సిబ్బంది కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. శనివారం ఎస్పీ మాట్లాడుతూ.. ఈనెల 22నుంచి చేపట్టబోయే కార్యక్రమాల్లో వారంలో రెండు రోజులు పోలీసులు మీ గ్రామాల్లో మీ దగ్గరికే వచ్చి పోలీసు సేవలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. డయల్ 100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్, మాధకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం నష్టాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

మద్యం పట్టివేత..

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 20: మండలంలోని అప్పారెడ్డిపల్లిలో శ్రీశైలం దుకాణంపై ఎస్సైశ్రీహరి పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించా రు. ఈ దాడిలో అక్రమంగా నిల్వ చేసిన 32 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కొత్తకోటలో..

కొత్తకోట, ఏప్రిల్ 20: పట్టణంలోని ఓ వైన్‌షాప్ నుంచి వనపర్తి మండలం పెద్దగూడెంకు చెందిన కార్తీక్ శనివారం మధ్యాహ్నం 17లీటర్ల రూ.7,300 విలువగల మద్యం, బీరు బాటిల్స్ తీసుకెళ్తుండగా సాయిరాం ఫంక్షన్‌హాల్ ఎదురుగా పట్టుకొన్నట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. అనుమతులు లేకపోవడంతో స్టేషన్‌కు తరలించి మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు కార్తీక్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎర్రవల్లిలో..

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 20 : అక్రమమద్యం పట్టుబడి కేసు నమోదైన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు..పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా శనివారం రోజు మధ్యాహ్నం పాతఎర్రవల్లి వద్ద ఆటోలో తనిఖీచేయగా 44 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ రూ.49వేల ఉంటుంద న్నారు. అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న షేక్‌ఫయాజ్‌బాషాపై కేసునమోదు చేశారని ఎస్సై తెలిపారు.

రాజోళిలో..

రాజోళి, ఏప్రిల్ 20 : మండలంలోని మాన్‌దొడ